
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
## నిజామాబాద్
శుక్రవారం 11 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03

## బోధన్ పట్టణాభివృద్ధికి కృషి చేస్తా



బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 10:- బోధన్ పట్టణాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ అద్యక్షులు గంగాధర్ రావ్ పట్వారీ అన్నారు. గురువారం పట్టణంలోని మహా లక్ష్మి మందిర హాలులో నూతన కార్యవర్గంచే ఎలక్షన్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ రావ్ పట్వారీ మాట్లాడుతూ గతంలో కూడా తాను దాదాపు పదిహేను సంవత్సరాలు బోధన్ పట్టణాభివృద్ధి కమిటీ



# సద్దుల సంబురం

- ఊరూవాడా మార్మోగిన బతుకమ్మ పాటలు
- మహిళల, యువతుల ఆటపాటలతో కోలాహలం తొమ్మిది రోజులపాటు
- వైభవంగా వేడుకలు చెరువుల్లో, వాగుల్లో బతుకమ్మల నిమజ్జనం

వివరాలు 2లో..

## పండగ రోజు పూల ధరలకు రెక్కలు

### సాధారణ రోజుల కంటే రెట్టింపు ధరలకు మార్కెట్లో పూల విక్రయం

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ, :
బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రులు, దసరా పండగల వేళ పూల మార్కెట్లో వాటి ధరలకు రెక్కలొచ్చాయి. పూల వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి పూల రేట్లను అమాంతం పెంచేశారు. దీంతో మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించే బతుకమ్మ పండుగ లో మార్కెట్లో పూల ధరలను చూసి షాక్కు గురవుతున్నారు. ఈ మూడు

వివరాలు 3లో..



## హిట్ అండ్ రన్ కేసులలో పరిహారం మంజూరు కోసం సత్వర విచారణ

### మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:నిజామాబాద్, అక్టోబర్ 10: గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మృతి చెందిన, తీవ్రంగా గాయపడిన (హిట్ అండ్ రన్) కేసులలో బాధితులకు, వారి కుటుంబీకులకు చట్ట ప్రకారం నష్ట పరిహారం

వివరాలు 3లో..



## ఫేక్ యూపీఏ మెసేజ్ తో 50 వేల రూపాయలకు టోకరా.....

### ఆన్ లైన్ పే చేయకుండా ఫేక్ మేసేజ్ తో మోసం......




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** యూపిఏ చేసినట్లు పేక్ మెసేజ్ చూపించి రూ. 50 వేలు తీసుకుని మోసగాడు జారుకున్నసంఘటన నిజామాబాద్ నగరంలో జరిగింది. నగర నాల్గవ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ కు చెందిన రాఘవేంద్ర చారీ ఈ నెల 8న ఆర్య నగర్ కు చెందిన బ్యాంకు డిపాజిట్ మెషీన్ లో రూ. 50 వేలు నగదు జమ చేసేందుకు వచ్చాడు. అక్కడే ఉన్న ఒక వ్యక్తి తనకు అత్యవసరంగా రూ. 50 వేలు అవసరం ఉందని అ డబ్బు తనకు ఇస్తే యూపిఏ చేస్తానని నమ్మించాడు. రాఘవేంద్ర చారీ తన వద్ద ఉన్న రూ. 50 వేలు ఇవ్వగానే తన పోన్ నుంచి యుపిఏ చేసినట్లు ఒక పేక్ మే సేజ్ చేసి జారుకున్నాడు. డబ్బులు క్రేడిట్ కాకపోవడంతో తాను మోసపోయానని గ్రహించి పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రౌడీషీటర్లకు నగర సీఐ శ్రీనివాసరాజు కౌన్సెలింగ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్ :** నగరంలోని రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచినట్లు నగర సీఐ శ్రీనివాసరాజు తెలిపారు. నగరంలోని రెండో టౌన్ పరిధిలో గల రౌడీషీటర్లకు గురువారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పండుగలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.





## సమాజ హితమే ఆర్ఎస్ఎస్ ధ్యేయం....



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** దేశం, ధర్మం రక్షణ..సమాజాన్ని జాగ్రుతం చేయడమే ఆర్ఎస్ఎస్ ధ్యేయమని హిందూ జాగరణ మంచ్ (హిందూవాహిని) జాతీయ సంఘటన మంత్రి పెనుబల్లి దేవేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని హరిచరణ్ మార్వాడీ పాఠశాలలో గురువారం ఆర్ ఎస్ ఎస్ విజయదశమి ఉత్సవాన్నిఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్ ఎస్ ఎస్ కుసాటి వచ్చే సంస్థ ప్రపంచంలోనే లేదన్నారు. సమాజహితం కోసం తిరస్కారాలు, అణచివేతలను ఎదుర్కొని గత 99ఏళ్లుగా ఆర్ ఎస్ ఎస్ నిలబడిందన్నారు. గో హత్యలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా సంతకాల సేకరణ, వివేకానంద శిలాస్మారకం,రామ సేతు పరిరక్షణ ఉద్యమం, రామజన్మభూమి ఉద్యమంలో ప్రజామద్దతుతో ఆర్ ఎస్ ఎస్ విజయం సాధించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, వేయి మంది స్వయం సేవకులు పాల్గొన్నారు.

# సద్దుల సంబురం









**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**
నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో బతుకమ్మ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. గురువారం చివరి రోజు సద్దుల బతుకమ్మతో పండుగ ముగిసింది. పల్లెలను ప్రేమించి.. పువ్వులను పూజించి.. ప్రకృతిని ఆరాధించే... గొప్ప సాంస్కృతిక వైభవం సద్దుల బతుకమ్మ పండుగను జిల్లావ్యాప్తంగా ఆడపడుచులంతా ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపమైన వేడుకలు అంబరాన్నంటాయి. ఈనెల 2న ఎంగిలపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. సద్దుల బతుకమ్మ సందర్భంగా గురువారం ఊరూవాడా ఉయ్యాల పాటలతో మారుమోగాయి. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా.. పల్లెపట్నం బతుకమ్మలతో మురిసిపోయాయి. తీరొక్క రంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి వీధుల్లో, ఆలయ ఆవరణలో పెట్టి మహిళలు బతుకమ్మ ఆడారు. బాలికలు, యువతను సైతం బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ కోలాటాలతో ఆనందంగా ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. జిల్లాలోని ప్రధాన వీధుల్లో, అమ్మవారి మండపాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ బతుకమ్మ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని





బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు కార్యక్రమం అనంతరం స్థానిక చెరువుల్లో , వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం తమ వెంట తెచ్చుకున్న సద్దులను ఆరగించారు.

## జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ గా అంతిరెడ్డి రాజిరెడ్డి...

### నియామక పత్రాన్ని అందజేసిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి....



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్ జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మెన్ అంతరెడ్డి రాజారెడ్డి నియమితులు అయ్యారు. జిల్లా కు చెందిన అంతరెడ్డి రాజారెడ్డిని డిసిఎల్ చైర్మెన్ గా నియమిస్తు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంకటేశం ఉత్తర్వులు బుదవారం జారీ చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి,బోదన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి గురువారం నియమాక పత్రాన్నిరాజారెడ్డికి అందచేశారు. నిజామాబాద్ నగరంకు చెందిన రాజారెడ్డి 1981 - 82 మద్య కాలంలో నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులుగా పని చేశారు. 1989 నుంచి95 వరకు డిసిసి ఉపాధ్యక్షునిగా ఉన్నారు. 1992-95 వరకు నిజామాబాద్ పిఏసీఎస్ కు చైర్మెన్ గా 1992 నుంచి 2005 వరకు డిసీసీబి డైరెక్టర్ గా పని చేశారు. 1997 నుంచి 2004 వరకు సర్వ సమాజ్ సలహదారుగా, 1997 నుంచి 2004 వరకు నగర కాంగ్రెస్అధ్యక్షులుగా పని చేశారు. 2011 నుంచి ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ లో ఉండి, మాజీ మంత్రి సుధర్శన్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్నందుకే జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మెన్ గా నియమించారు. జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మెన్ గా తనను నియమించినందుకు అంతరెడ్డి రాజారెడ్డి ఈ మేరకు సీయం రేవంత్ రెడ్డితో పాటు బోదన్ ఎమ్మెల్యే సుధర్శన్ రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



# పండగ రోజు పూల..
# ధరలకు రెక్కలు

## సాధారణ రోజుల కంటే రెట్టింపు ధరలకు మార్కెట్లో పూల విక్రయం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ, :**
బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రులు, దసరా పండగల వేళ పూల మార్కెట్లో వాటి ధరలకు రెక్కలొచ్చాయి. పూల వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి పూల రేట్లను అమాంతం పెంచేశారు. దీంతో మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించే బతుకమ్మ పండుగ లో మార్కెట్లో పూల ధరలను చూసి షాక్కుగురవుతున్నారు. ఈ మూడు పండగలకు పువ్వులతో దగ్గరికి సంబంధం ఉన్న నేపథ్యంలో ఎలాగైనా ప్రజలు పూలను కొనుగోలు చేస్తారని ఉద్దేశంతో వ్యాపారులు సిండికేట్ గా మారి కావాలని ధరలను పెంచేశారు. వారు ఏ రేట్ చెప్తే ఆ రేటు పెట్టి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఏమైనా అడిగితే మహారాష్ట్ర నుంచి పూలను అధిక ధరలకు కొనుగోలు చేసి తీసుకు వస్తున్నామని పూల వ్యాపారులు మోసానికి పాల్పడడం ప్రతి పండగల పూట వారికి పరిపాటిగా మారింది. అవే ధరలు, అవే పూలు సాధారణ రోజుల్లో మామూలు ధరలో ఉండే పువ్వులు పండగలు రాగానే రెట్టింపు ధరలకు పెంచేస్తూ ప్రజల నుండి అధికంగా ధరలతో వసూళ్లకు పాల్పడుతున్నారు.

# హిట్ అండ్ రన్ కేసులలో పరిహారం
# మంజూరు కోసం సత్వర విచారణ

### మానిటరింగ్ కమిటీ సమావేశంలో
### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
నిజామాబాద్, అక్టోబర్ 10 : గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మృతి చెందిన, తీవ్రంగా గాయపడిన (హిట్ అండ్ రన్) కేసులలో బాధితులకు, వారి కుటుంబీకులకు చట్ట ప్రకారం నష్ట పరిహారం మంజూరు చేసేందుకు వీలుగా త్వరితగతిన విచారణ జరపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆయా డివిజన్ల ఆర్డీఓలను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన ఆయన ఛాంబర్లో గురువారం హిట్ అండ్ రన్ కేసుల జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో 32 హిట్ అండ్ రన్ కేసులు నమోదవగా, వాటిలో 27 ప్రమాద ఘటనలకు సంబంధించి బాధిత కుటుంబాలు గుర్తించబడినాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వీటిలో నిజామాబాద్ డివిజన్ పరిధిలో 17, ఆర్మూర్ డివిజన్లో 7, బోధన్ డివిజన్లో 3 కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, హిట్ అండ్ రన్ కేసులలో మృతి చెందినట్లైతే చట్ట ప్రకారం సాధారణ బీమా కౌన్సిల్ ద్వారా బాధిత కుటుంబీకులకు రూ. 2 లక్షలు, తీవ్రంగా గాయపడితే బాధితులకు రూ. 50 వేలు నష్ట పరిహారం అందించాల్సి ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బాధితులకు పరిహారం మంజూరు చేసేందుకు వీలుగా త్వరితగతిన సమగ్ర విచారణ జరిపి నివేదికలు సమర్పించాలని ఆర్డీఓలకు సూచించారు. విచారణ నివేదిక రూపకల్పనకు అవసరమైన వివరాలను ఆర్డీఓలకు అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాప్యానికి తావులేకుండా బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని, అదే సమయంలో అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలన చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్





రావు, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణాభివృద్ధికి కృషి చేస్తా



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 10 :-** బోధన్ పట్టణాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావ్ పట్వారీ అన్నారు. గురువారం పట్టణంలోని మహా లక్ష్మి మందిర హాలులో నూతన కార్యవర్గంచే ఎలక్షన్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ రావ్ పట్వారీ మాట్లాడుతూ గతంలో కూడా తాను దాదాపు పదిహేను సంవత్సరాలు బోధన్ పట్టణాభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన అపార అనుభవం ఉందన్నారు. అందరి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సెషన్స్ కోర్టు పీపీగా ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా గురువారం ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలోని ధర్పల్లిలో జన్మించిన రాజేశ్వర్ రెడ్డి ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం గ్రామంలోనే పూర్తి చేశారు. నిజామాబాద్ నగరంలో ఇంటర్, ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో డిగ్రీపూర్తి చేసి మహారాష్ట్రలోని నాందెడ్ లా కళాశాల నుంచి 1986లో పట్టభద్రులయ్యారు. అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ లో న్యాయవాది గా పేరు నమోదు చేసుకుని నిజామాబాద్ జిల్లాకోర్టు లో న్యాయవాది గా ప్రాక్టీస్ ప్రారంభించారు. గతంలో ఆయన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహించారు. విద్యార్థి దశలో, న్యాయవాది గా ప్రాక్టీస్ చేస్తున్న కాలంలో యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ లో ఉమ్మడి జిల్లాలో ఉన్నత పదవులు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా పని చేసిన ఆయన.. కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలకు న్యాయసంబంధిత వ్యవహారాల్లో పూర్తి సహకారం అందించారు. మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రీయాశీలకంగా పాల్గొన్నారు. గురువారం జిల్లాకోర్టు ప్రాంగణంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయంలో ఇన్ చార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదస్తు రాజారెడ్డి.. రాజేశ్వర్ రెడ్డికి బాధ్యతలు అప్పటించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు ఆకుల రమేశ్, నీలకంఠ రావు, ఎర్రం గణపతి, గడుగు గంగాధర్, రాజ్ కుమార్ సేబేదార్, 3 ఆచార్య, మంచికట్ల గోవర్ధన్, కిరణ్ కుమార్ గౌడ్,వెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆశా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### దసరా శరన్నవరాత్రల్లో బాగంగా నాళేశ్వర్ గ్రామంలో ఈ రోజు చండిహెూమం,ఆన్నదానం నిర్వహించిన శ్రీరామ్ యూత్ సభ్యుల్

### గణపతి పూజా,చండిహెూమం పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గోన్న సోసైటి ఛైర్మన్ మగ్గరి హన్మండ్లు



**ప్రజాజ్యోతి బోధన్ ప్రతినిధి :** నవిపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్బంగా నాళేశ్వర్ లోని శ్రీ రామ్ యూత్ సభ్యులు ఎర్పాటు చేసినా దుర్గామాత దగ్గర మొదట గణపతి పూజా,చండీ హెూమం,చండి హవనం,పారాయణం వేద పండితులు నిఖీల్ గారి ఆద్వర్యంలో భక్తి శ్రద్దలతో ప్రత్యేక విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది,ఆనంతరం మండపం నందు ఆన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్బంగా మగ్గరి హన్మండ్లు మాట్లాడుతు నాళేశ్వర్ గ్రామంలో గత పదమూడు సంవత్సరాలుగా శ్రీ రామ్ యూత్ సభ్యులు శరన్నవరాత్రుల్లో బాగంగా దుర్గామాత ను ఏర్పాటు చేయడం జరుగుతుంది, వారికి గ్రామం తరుపున ప్రత్యేక దన్యవాదాలు తెలుపుకున్నాము,పదమూడవ వార్షికోత్సవం సందర్బంగా ఈ రోజు చండి హెూమం కార్యక్రమంలో పది కుటుంబాలు కుటంబ సమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,ఆ దుర్గామాత ఆశిస్సులు ఎల్లప్పుడు నాళేశ్వర్ ప్రజలపై ఉండాలని,పాడిపంటలు పుష్కలంగా పండాలని మొక్కుకోవడం జరిగింది,యువకులంతా శ్రీ రామ్ యూత్ సభ్యుల మాదిరిగానే భక్తి మార్గంలో నడావాలని వారిలాగే ప్రతి యువజన సంఘాల పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకోవడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో సోసైటి ఛైర్మన్ మగ్గరి హన్మండ్లు, మాజి సర్పంచ్ ద్యాగ సరిన్,రమేష్, బోజేందర్, శంకర్,సూదాకర్, యూత్ సభ్యులు శ్రీకాంత్,రాజేందర్,ప్రణిల్,ప్రదిఎ
,రాము,సతీష్,నరేష్,నవిన్,తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

## నుడా ఛైర్మన్ గా కేశ వేణు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ** నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(నుడా) ఛైర్మన్ గా కేశ వేణు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వేణుకు నియామక ఉత్తర్వులు అందజేయనున్నట్లు తెలిసింది. నగరానికి చెందిన కేశ వేణు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. ప్రస్తుతం పార్టీ నగర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ.

**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గురువారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ అధ్యక్షతన దసరా కానుకగా గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.